## ఎంపి మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై నిరసన




నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

**తాడిపత్రిటౌన్, జూలై 21 ప్రభాతవార్త**

వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టును వ్యతిరేకిస్తూ తాడపత్రి పట్టణంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా రమేష్‌రెడ్డి నివాసం నుండి వాహనాల్లో ర్యాలీగా పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని కేవలం వైసిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురుచేయాలని కూటమి ప్రభుత్వం పన్నాగాలు పన్నుతోందని ఆరోపించారు. ఎంపి మిథున్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌పై మండిపడ్డారు. లిక్కర్ స్కాంకు ఎంపికి ఏం సంబంధం అని కనీసం ఆ శాఖకు చెందిన మంత్రిపై కూడా ఆరోపణలు చేయకుండా సంబంధం లేని వ్యక్తులను కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తోందని కూటమి ప్రభుత్వ వ్యవహారంపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడి 11 ఏళ్ల సుపరిపాలనపై కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

**తాడిపత్రిటౌన్, జూలై 21 ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్రమోడి 11 ఏళ్ల సుపరిపాలనపై భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని 248 బూత్‌లో సోమవారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా దేశంలో 8 కోట్ల మందికి అలాగే మన రాష్ట్రంలో 2.65 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత బియ్యం అందుతున్నాయన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో నాలుగు కోట్లకు పైగా ఇల్లు నిర్మించారని, అలాగే రాష్ట్రంలో 23 లక్షల ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు. దేశంలోని గ్రామీణ గృహాలకు హార్ఘర్ జల్ యోజన పథకం ద్వారా మంచినీటి కొలాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా దేశంలో 50 కోట్ల పైగా రాష్ట్రంలో మూడు కోట్లకు పైగా ప్రజలు భీమా సౌకర్యం పొందారని, పిఎం సన్నిధి యోజన పథకం ద్వారా దేశంలో 68 లక్షలకు పైగా రాష్ట్రంలో 3.84 వేలకు పైగా వీధి వ్యాపారులకు హామీ రహిత రుణాలు మంజూరు చేయడం జరిగిందని వారు విరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, అదిశేషారెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షులు రాంబాబు, పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్‌రాజు, రూరల్ అధ్యక్షులు శేషానందరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మైనార్టీ రూరల్ అధ్యక్షులు జమాల్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, జూలై 21 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూల మాలలతో పాటు వెండిముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత, ప్రజా సంఘాల సమావేశం



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జులై 21 ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ సమస్యలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, అట్రాసిటీ కేసుల్లో ఎస్సీ ఎస్టీల పైన కౌంటర్ కేసులు, దళిత గిరిజనులపైన అకారణంగా జరిగే దాడులకు నిరసనగా ఈనెల 30వ తారీఖున అనంతపురం నగరం జిల్లా పరిషత్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని దళిత గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమానికి దళిత గిరిజనులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దళిత గిరిజనుల ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంటిమద్ది ఓబులేసు, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఏపీ నారాయణస్వామి, నేరమెట్ల ఎల్లన్న, చిన్న కేశవులు ,చిన్న ఆంజనేయులు,బంగి ఓబుళపతి, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.నగేష్. బండారు చంద్ర, బాసాని శీను, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శివశంకర్, వరప్రసాద్, మందల పకీరప్ప, చెర్ల రామాంజి,బడికి రాజు బండారు,అనిల్ కుమార్, నల్లప్ప పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**నల్లమాడ జూలై 21 ప్రభాతవార్త**



మృతునికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

మండలం పరిధిలోని కొండవారిపల్లి కీ చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వరదప్ప సోమవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు గ్రామానికి వెళ్లి పార్టీ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వేమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి, వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శంకర, మైల రామచంద్ర, బుట్టి నాగభూషణం నాయుడు, సర్పంచ్ రమావత్ భారతి, కోట్ల మంజునాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ



విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నల్లమాడ జూలై 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బాసమ్మవారిపల్లెకి చెందిన దుద్దుకుంట తిరుపాల్ రెడ్డి తన భార్య జ్ఞాపకార్థంగా 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సోమవారం భార్య సునంద మొదటి వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరలతో పాటు పాఠశాలలో 50 మంది విద్యార్థులకు బుక్కులు, పెన్సిల్లు, అట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ నా భార్య సింగల్ విండో డైరెక్టర్ గా పనిచేసి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. భవిష్యత్తులో నా భార్య జ్ఞాపకార్థం మున్ముందు గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయాన్ని అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్తెలు పరమేశ్వరి , రాజేశ్వరి, గోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం



విరాళం అందచేస్తున్న కొండకమార్ల మునీర్

**తనకల్లు, జూలై 21 ప్రభాతవార్త**

మండలంలోని బాలసముద్రం గ్రామం కొక్కంటి క్రాస్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రూబీ జనరల్ స్టోర్ నిర్వాహకుడు కొండకమార్ల మునీర్ 10,116 రూపాయల విరాళాన్ని అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులకు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా కొండకమార్ల మునీర్ మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తన వంతుగా విరాళం అందచేయడం సంతోషంగా వుందన్నారు. బిఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు.

## స్వకుల సాలి సమాజం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కేందోలే శారద

**తాడిపత్రిటౌన్, జూలై 21 ప్రభాతవార్త**



కేందోలే శారద

స్వకుల సాలి సమాజం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తాడిపత్రికి చెందిన కేందోరే శారదను ఎంపిక చేశారు. అనంతపురంలోని గుత్తి రోడ్డు లో వున్న శ్రీఅంబాభవాని దేవస్థానం ఆవరణలో జరిగిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ స్వకుల సాలి సమాజ కార్యవర్గ సభ్యులు, ఆల్ యూనిట్స్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు హాజరుయ్యారు. 14వ మహా పరిషత్ విధి విధానాల గురించి ఇటీవల ఆంధ్రప్రదేశ్ సమాజంలో ఖాళీ అయిన పోస్టలను భర్తీ చేయడం జరిగింది. ఇందులో స్వకుల సాలి సమాజం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తాడిపత్రికి చెందిన స్వకుల సాలి సమాజం ప్రెసిడెంట్ కేందోలే చంద్రశేఖర్ సతీమణి కేందోలే శారదను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ స్వకుల సాలి అధ్యక్షుడు కాంబ్లే నగేష్, సరోదే విఠల్‌రావు, ఆల్ ఇండియా ఇసి మెంబర్ సపరే నాగరాజ్, జూజారే వెంకటసురేష్‌బాబు, సరోదే రాజేంద్రప్రసాద్, కాంబ్లే గోవిందరావు, గణేష్, వెంకటరమణ, రాచూరి భానుప్రసాద్, ఆల్ యూనిట్స్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

**పెద్దపప్పూరు, జూలై 21 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం అర్చకులు బాలుస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## విద్యార్థులకు ఆటవస్తువులు, పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూలై 21 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణం నందలపాడులోని శ్రీసరస్వతి శిశు మందిరం పాఠశాలలోని విద్యార్థులకు శ్రీకంబగిరి జ్యువెలర్స్ వారు ఆట వస్తువులను, పుస్తకాలను సోమవారం అందచేశారు. విద్యార్థులు బాగా చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆటవస్తువులు, పుస్తకాలు అందచేసిన వారికి పాఠశాల కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యం
- సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**ఓబుళదేవరచెరువు, జూలై 21, ప్రభాతవార్త**

కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రజలకు వివరించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. అర్హత ఉండి ఇంకా సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడీ-1 కేంద్రాన్ని తనిఖీ చేశారు. రిజిష్టలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కార్యకర్త జయమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి మంజూరు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ కాలనీ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి సన్‌రే అసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలో సంజీవ్‌ను ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు, మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తోందని డ్రైనేజి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

ఏరా ్పటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అండర్ డ్రైనేజి ఏర్పాటుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టి కుంట్లపల్లికి చెందిన మైనార్టీ నాయకుడు నబీషాబ్ మృతి చెందడం వారి స్వగ్రామానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, జోనల్ ఫైవ్ ఇంచార్జ్ ఎల్‌ఐసి నరసింహులు, మాజీ కో ఆప్షన్ నిజాం, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మండోజి ఆరీఫ్‌ఖాన్, తెలుగు యువత వీరారెడ్డి, సాకివేల శ్రీనివాసులు, డీలర్ రాజు, తౌఫిక్ ఖాన్, మైనార్టీ సెల్ షాను, రమణారెడ్డి, కుమార్ రాయల్, అబ్లు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలి



సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

**కదిరి, జులై 21 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయితీలో సర్వే నెంబర్ 720 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదలందరితో కలిసి కుమ్మరవాండ్ల సచివాలయంలో ఫిర్యాదుల దినోత్సవంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జగన్‌మోహన్, సాంబశివ, బాబ్‌జాన్‌లు మాట్లాడుతూ.. గత నాలుగు నెలల నుంచి సచివాలయం, తహశీల్దారు కార్యాలయాల్లో పేదలు వ్యక్తిగత దరఖాస్తులు ఇచ్చారన్నారు. కనీసం ఇంత వరకు రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలించకపోవడం బాధాకరమన్నారు. విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకున్నారని, ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామన్న హామీ ప్రకారం గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో నిర్మాణాలు చేపడుతామని దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంతమ్మ, భారతి, లక్ష్మిదేవి, పుష్ప, సరస్వతి, లక్ష్మిలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూలై 21, ప్రభాతవార్త**

స్త్రీశిశు అభివృద్ధి సంక్షేమ శాఖ(ఐసిడిఎస్) కార్యాలయాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని బిజెపి మండల శాఖ ఆధ ్వర్యంలో తహశీల్దార్ కార్యలయంలో సోమవారం ఇంచార్జ్ తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. మండల కేంద్రానికి దూరంగా ఐసిడిఎస్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో అధికారులు, సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళుతున్నారో తెలియడం లేదని, ఈ కారణంగా లబ్దిదారులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ఐసిడిఎస్ కార్యాలయం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని బిజెపి కన్వీనర్ వీరాంజనేయులు, అంజినప్ప, రామాంజినేయులు కోరారు.

## ట్రాన్స్‌కో ఏఈగా గౌరిశంకర్



ఏఈ శుభాకాంక్షలు తెలియచేస్తున్న సిబ్బంది

**ఓబుళదేవరచెరువు, జూలై 21, ప్రభాతవార్త**

మండల ఏపిఎస్‌పిడిసిఎల్ ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా గౌరిశంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కదిరి రూరల్ ఏఈగా పనిచేస్తూ ఓడీసికి బదిలీ అయ్యారు. గత కొన్ని నెలలుగా ఏఈ ఇంజనీర్ సీటు కాలిగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి ఏఈని నియమించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. బాధ్యతలు చేపట్టిన ఏఈ గౌరిశంకర్‌కు డిఈ ఓబులేసు, బిల్ కలెక్టర్ కర్ల వేణుగోపాల్, లైన్‌మెన్‌లు గంగాధర్, రామాంజినేయులు, గోపాల్‌నాయక్ సిబ్బంది రామక్రిష్ణ, నిరంజన్, హరి, రాక్రేనాయక్, భాస్కర్, ఉత్తన్న, సాయిగణేష్‌రెడ్డి ఆపరేటర్ మహేష్ తదితరులు కలసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**తలుపుల, జూలై 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎనమల దొడ్డివారిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో వాసుదేవ రెడ్డి మామిడి తోట దగ్గర పేకాట ఆడుతున్న స్థావరంపై స్థానిక ఎస్సై నరసింహుడు తన సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడు మందిని అరెస్టు చేయడంతో పాటు, రూ.25070 రూపాయలు నగదు, ఐదు బైకులు, ఆరు సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు



పేకాట ఆడుతున్న వ్యక్తులు

### బిజెపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా

## సోమే వెంకటరమణ, ఇందుకూరు భయ్యారెడ్డి

**నల్లచెరువు జులై: 21. ప్రభాతవార్త**




సోమ వెంకటరమణ. ఇందుకూరు భయ్యా రెడ్డి

మండల బిజెపి కార్యకర్తలకు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లాలో బిజెపి పార్టీ జరిగిన నూతన కమిటీ సమావేశాలను నిర్వహించగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నల్లచెరువు మండలానికి చెందిన సోమే వెంకటరమణ, ఇందుకూరు బయా రెడ్డిలకు. జిల్లా ఎగ్జిక్యూట్ నెంబర్లుగా నిర్మించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మండల నాయకులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, మమ్మల్ని నమ్మి పార్టీ పదవులను కట్ట బె ట్టడంతో బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వంనకు పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను 11 సంవత్సరం పాటు పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పార్టీ అభివృద్ధి బాటలో నడుచుకుంటామని తెలిపారు బిజెపి.రాష్ట్ర అధ్యక్షులు పి వీఎం మాధవ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, రాష్ట్ర యువ మోర్చ అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, కిషన్ మోర్చా అధ్యక్షులు కేశవరెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్, కిషన్ మోక్ష మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షమీవుల్లా, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు జెరిపిటి శంకర, గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు గణేష్ నాయక్, పెద్దలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్ఎన్ఆర్ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు



ఆర్ ఎన్ ఆర్ కాలనీ లో తొలి అడుగు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జులై 21 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచనపల్లి,గ్రామపంచాయతీఆర్ ఎన్ ఆర్ కాలనీ లో టిడిపి నాయకులు సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి కాలనీలోని ఇంటింటికి వెళ్లి తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు రాచనపల్లి గ్రామపంచాయతీలోని ఆర్ ఎన్ ఆర్ కాలనీలో సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి తొలి అడుగు కరపత్రాలను అందజేసీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్, యాదవ సాధికార సమితి అధ్యక్షులు బిల్లా నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పూత్తా ఎర్రి స్వామి, టిడిపి నాయకులు వీరేష్,రాజా, మహేష్, వెంకటరాముడు, మల్లికార్జున, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

- శాశ్వత పరిష్కారానికి గ్రామస్తులతో మాట్లాడిన జింకా సూర్యనారాయణ
- కొడిమిలో వర్షపు నీటి సమస్యపై సత్వర స్పందన



వరుసకు నీటిని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, జులై 21 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం కోడిమి గ్రామంలో రాముని దేవాలయం వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో సోమవారం కోడిమి గ్రామాన్ని మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను గుర్తించిన ఆయన, ఎన్.ఆర్.జి.ఎఫ్ నిధుల ద్వారా దాదాపు రూ.20 లక్షలతో శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అక్కడ ఉన్న కాలువ సమస్యను కూడా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో పాములరాయి రఘు ,బ్యాళ్ల రాము ,స్టోర్ డీలర్ భగవంతు, డొక్కా నాగార్జున, బాలన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడియ రాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా మంజునాథ్

**ఓబుళదేవరచెరువు, జూలై 21, ప్రభాతవార్త**



మంజునాథ్

ఏపి వడ్డెర, వడియరాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మడలంలోని నల్లగుట్లపల్లికి చెందిన అండ్వకేట్ మంజునాథ్ ఎంపికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో మంజునాథ్ విలేకరులతో మాట్లాడుతూ వడియ రాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనను ఎంపిక చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ బేబి రాణి ఉత్తర్వులు జారీ చేసిందన్నాడు. తన సామాజిక వర్గానికి చెందిన వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా పోరాటం చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానన్నారు.

06ATP27_06ATP27.qxd 21-07-2025 PM 10:17 Page 1



## సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా సాకే ఓబులేసు నియామకం...!

**ధర్మవరం బీజేపీ కార్యాలయంలో ఘన సన్మానం...!**

**ధర్మవరం బిజెపి నేత సాకే ఓబులేసుకు జిల్లా స్థాయి కీలక బాధ్యత.**

ధర్మవరం, జూలై 21 (ప్రభాతవార్త)

భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా నూతన జిల్లా కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు సాకేఓబులేసు సత్యసాయిజిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని పురస్కరించుకొని ధర్మవరం లోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో సాకే ఓబులేసుకి ఘన సన్మానం నిర్వహించబడింది. బీజేపీ నేతలు, కార్యకర్తల సమక్షంలో ఆయనకు శాలువాకప్పి,పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ హరీష్ మాట్లాడుతూ సాకే ఓబులేసు విద్యార్థి దశ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, పార్టీలో అనేక కీలక పదవులు నిర్వర్తిస్తూ నిరంతరంగా పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్నారన్నారు. తితీజుశి పట్టణ కార్యదర్శిగా, తితీజుశి భాగ్ ప్రముఖ్‌గా, రాష్ట్రకార్యవర్గ సభ్యునిగా, కోకన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారనితెలిపారు. 2014నుండి బీజేపీలో ఉమ్మడి అనంతపురం యువమోర్చా జిల్లా ప్రధానకార్యదర్శిగా, అనంతపురం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా, హిందూపురం పార్లమెంట్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, రాప్తాడు అసెంబ్లీ ఇంచార్జ్‌గా, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. ఇప్పుడాయన ప్రధానకార్యదర్శిగా నియమించబడడం కార్యకర్తలకుఆదర్శంగా నిలుస్తుందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో, జిల్లా అధ్యక్షుడు జి.యం. శేఖర్ మార్గదర్శనంలో ఓబులేసు పార్టీ పటిష్టత కోసం మరింత శ్రద్ధగా పనిచేస్తారని ధర్మవరం బీజేపీ తరపున హరీష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన సాకే ఓబులేసు మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ నుంచి బీజేపీ వరకు నా ప్రయాణం ఎంతో కృషితో నిండి ఉంది. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రతి నేతకు నా కృతజ్ఞతలు. ఈ బాధ్యతను గౌరవంగా, నిబద్ధతతో నిర్వహిస్తాను. రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ కి, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ కి, తన నియామకానికి తోడ్పడిన రాష్ట్ర, జిల్లానేతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ నాగభూషణ ఆచారి, గరుగుమల్లికార్జున, మహేష్,మల్లికార్జున, కొండమీద రాయుడు, సాకే రవి కుమార్, పోతుకుంట రాజు, ప్రదీప్, అనిల్, రమేష్, నాగులయ్య మహాలక్ష్మి, రాధమ్మ, శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనలో పాల్గొన్న అమరాపురం టిడిపి నాయకులు



అమరాపురం టిడిపి నాయకులు దృశ్యం

అమరాపురం జూలై 21 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో సోమవారం పర్యటించిన రాష్ట్ర హోం శాఖ మంత్రివంగలపూడి అనిత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పర్యటనలు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమలతిప్పేస్వామిల ఆధ్వర్యంలో జరిగాయి. ఈకార్యక్రమానికి అమరాపురం మండలం నుండి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలి అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ తరపున భారీగజమాలతో స్వాగతంపలికారు. ఈసందర్భంగా అమరాపురం మండలం లోని ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం నందు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, శివరుద్రప్ప, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, అమరాపురం జడ్పిటిసిస్వారక్కనరసింహామూర్తి, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు,మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, చెన్నప్ప, టిడిపి సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్తా, సింగల్ విండో డైరెక్టర్లు జనసేన నాయకుడు డాక్టర్ ధనంజయ,దాదాపీర్,డీలర్లసంఘంఅధ్యక్షుడుతిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, పేలుబండ రామన్న, గోవిందప్ప, డీలర్ రమేష్, పుల్లికుంటరాజు, సేకునప్ప, నాగోనపల్లి మంజునాథ్, డీలర్ జయప్ప, కుమార్ స్వామి, గొల్లమారనపల్లి మంజు యాదవ్, కెంకెర తమ్మ రాయప్ప, నిద్ర గట్ట లోకేష్ ,ఎంపీటీసీ ఓంకార్ స్వామి, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహామూర్తి ,రామకృష్ణ పాండురంగప్ప, ఏంజారప్ప, టైలర్ రామాంజి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపే

### అమరాపురం ఎంపీపీ ఈరన్న



ఎంపీపీ ఈరన్న

అమరాపురం జూలై 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ఇలాంటి సంబంధం లేకున్నా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అమరాపురం ఎంపీపీ ఈరన్న ఆరోపించారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు తారాస్థాయికి చేరుతున్నాయన్నారు. వైకాపా ముఖ్య నాయకులను ముందుగానే టార్గెట్ చేసుకుని లేనిపోని ఆరోపణలతో అనుకూలమైన మీడియాలో కథనాలు ప్రచురిస్తూ ఆ తర్వాత అతనే మాస్టర్ మైండ్ అంటూ చుట్టూ కథ అల్లుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.దానిలో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారని, అసలు మద్యం కేసు అనేదే ఒక మిథ్య. అవినీతి జరిగిందా? లేదా ?అనేదిప్రజలకుతెలుసు.ప్రభుత్వ అనుమతితో షాపులు నడిస్తే ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుంది? ఏమీ లేని కేసులో ఇప్పుడు అందర్నీ అరెస్టులు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆరోపించారు.వైకాపా అధినేత జగన్ వద్ద ఉన్న ముఖ్య నేతలను అరెస్ట్ చేసి భయపెట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని, జగన్ భయపడే మనిషి కాదు, చంద్రబాబు ప్రభుత్వ తప్పుడు కేసులకు భయపడమన్నారు. గతంలో అక్రమ కేసులతో జైల్లో పెట్టిన కూడా జగన్ వైకాపా పార్టీ పెట్టిముఖ్యమంత్రి అయినట్లు ,త్వరలోనే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమయ్యాయని మిథున్ రెడ్డి నిర్దోషిగా బయటపడడం ఖాయమన్నారు

## విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనపై మండలాధికారుల పరిశీలన

వజ్రకరూరు జూలై 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మోలిక వసతులపై మండల అధికారు లు సోమవారం పాఠశాల సందర్శించి పరిశీలించారు. ఈనెల 15 న పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, మోలిక వసతులు, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థులకు బోధన తదితర అంశాలను పరిశీలించి తహసిల్దారు ,ఎంపీడీవో, ఎంఈఓ లకు పలు అంశాలపై ఫిర్యాదు చేసి, వాటిని సరి చూడాలని సూచించివెళ్లారు. వారి సూచనల మేరకు తహసిల్దార్ నరేష్ కుమార్, ఎంపీడీవో శివాజీ రెడ్డి, ఎంఈఓ లు ఎర్రి స్వామి, తిమ్మప్పలు పాఠశాలను పరిశీలించారు. మరుగుదొడ్లను హాస్టల్ ను, పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని హెచ్చరించారు మరో మారు పరిశీలనకు వచ్చినప్పుడు ఇలాగే ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు చేపడతామన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదన్నారు.



పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న మండల అధికారులు

## రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు రామాపురం పాఠశాల విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బత్తలపల్లి, జులై 21 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ ఆదివారం అనంతపురం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో సబ్ జూనియర్స్,జూనియర్స్ బాల్ బాడ్మింటన్ సెలక్షన్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సెలక్షన్లలో రామాపురం పాఠశాలకు చెందిన ఆరు మంది విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు.సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో నవదీప్, బాలికల విభాగంలో ప్రణీత, జూనియర్స్ బాలుర విభాగంలో ఇబ్రహీం,ప్రదీప్, బాలికల విభాగంలో చరిత, జస్విత ఎంపికైనట్టు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలు సబ్ జూనియర్స్ ప్రకాశం జిల్లాలో జరగనుండగా,జూనియర్స్ పోటీలు శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నారాయణప్ప సంజీవులు,కేశవయ్య, తరిగోపుల చౌదరి, ఉపాధ్యాయులు అహ్మద్ జాన్,వరదరాజులు,బాలాజీ, శ్రీదేవి,పుష్పలత,ప్రమీల, షాహినా, సుల్తానాబేగం,పద్మావతి,కామాక్షి,సుమలత పాల్గొన్నారు.

## వివాహిత మిస్సింగ్ కేసు నమోదు

బత్తలపల్లి, జూలై 21 ప్రభాతవార్త



ఇంటి నుండి వెళ్లిపోయిన ముత్యాలమ్మ అలియాస్ దీపిక ఫైల్ ఫోటో

మండల కేంద్రంలో బంధువుల ఇంటిలో ఉన్న వివాహిత ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. సోమవారం ఎస్ఐ సోమశేఖర్ తెలిపిన వివరాల మేరకు ధర్మవరం టౌన్ దుర్గానగర్ కు చెందిన బోయ రాజా, ముత్యాలమ్మ అలియాస్ దీపిక గత ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారన్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వల్ల భార్యాభర్తలు వేరుగా ఉండడంతో రాజా తమ్ముడైన దుర్గాప్రసాద్ బత్తలపల్లి లో ఉంటున్న తన ఇంటికి పిలుచుకుని వచ్చి ఇరువురిని కలిపే ప్రయత్నం చేసేందుకు తన ఇంటిలో ఇరువురిని ఉంచుకున్నారన్నారు. అయితే ఈనెల 17న రాజాకు ఆరోగ్యం సరిగా లేక బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్కు తన తమ్ముడు పిలుచుకుని పోయినాడన్నారు. ఆ సమయంలో ముత్యాలమ్మ ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడంతో ఆ విషయం ముత్యాలమ్మ తల్లికి దుర్గా ప్రసాద్ ఫోన్ చేసి చెప్పినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ముత్యాలమ్మ తల్లి ముత్యాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు.

## కస్తూరిబా గాంధీ విద్యార్థినులకు కంటి పరీక్షలు

తాడిమర్రి జూలై21 (ప్రభాతవార్త)



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు ఉరుకుందప్ప

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, డాక్టర్ హరిత ఆధ్వర్యంలో ఆప్తాలమిక్ డాక్టర్ ఉరుకుందప్ప విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 237 మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 15 మందికి కంటి చూపు సమస్యలు ఉన్నట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ కంటి పరీక్షల నిర్వహణపై ఉన్నత అధికారులకు నివేదికను పంపించి కంటి చూపుసమస్య ఉన్న విద్యార్థినిలకు కళ్ళ అద్దాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్ కుమార్, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, ఏఎన్ఎం కోమల, శివమ్మ, హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్, ఆశ వర్కర్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెల్లింపు గడువు పొడిగింపు

వజ్రకరూరు జూలై 21 ప్రభాతవార్త



మండల వ్యవసాయ అధికారి మధుకర్

ఖరీఫ్ సీజన్ లో పంటలను సాగు చేసే రైతులు బీమా చెల్లింపు గడువును జూలై 31 వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి మధుకర్ తెలిపారు. సోమవారం ఆయన వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడుతూ తుఫాను కరువు అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వలన, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటను సాగు చేసిన రైతులు దిగుబడి నష్టపోతే వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల ద్వారా పరిహారం చెల్లిస్తుంది అన్నారు. ఇందుకు రైతు కొంత ప్రీమియాన్ని వారు రుణం తీసుకున్న బ్యాంకులలో లేదా సిఎస్ఎస్ సెంటర్లో గానీ ప్రీమియం చెల్లించాలన్నారు. జూలై 15 వరకు ఉన్న గడువులు 31 వరకు ప్రభుత్వం పొడిగించిందన్నారు. పత్తి పంటకు ఎకరాకు 1140, వేరుశనగ పంటకు 640, దాటిన పంటకు 3750, టమోటా పంటకు 1600, అరటికీ 3000 రూపాయలను ఎకరాకు ప్రీమియంగా రైతులు చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

## విద్యార్థులు విజ్ఞానపరమైన ఆసక్తిని పెంపొందించుకోవాలి



టెలిస్కోప్ పై అవగాహన తెలుసుకుంటున్న విద్యార్థినిలు.



విద్యార్థినిలచేత డ్రోన్ ఆపరేట్ చేస్తున్న దృశ్యం

ధర్మవరం, జూలై 21(ప్రభాతవార్త)

ప్రతి విద్యార్థి విజ్ఞాన పరమైన ఆసక్తిని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి తనూజ్కుమార్ తెలిపారు. సైన్స్‌సిటీ ఆఫ్ ఆం ధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సమగ్రశిక్ష, ముస్కాన్ సహకారంతో స్థానిక కొత్తపేట బాలికల ఉన్నతపాఠశాలలో స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో పాఠశాల విద్యార్థులకు టెలిస్కోప్, రోబోటిక్స్, వర్చునల్ రియాలిటీ, డ్రోన్లు వివిధ రకాల రాకెట్స్ నమూనాలు, వాటి పనితీరు వంటి ఆధునిక సాంకేతిక అంశాలలపై ప్రాథమిక అవగాహన కల్పించడంతోపాటు ఈ సాంకేతికతలు ప్రస్తుతకాలంలో ఎలా ఉపయోగపడుతున్నాయో వివరిస్తూ విద్యార్థులచే హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ మాట్లాడుతూ.. సైన్స్ ఎడ్యుకేటర్లు విద్యార్థుల్లో విజ్ఞాన పరమైన ఆసక్తిని పెంపొందిండంలో కీలక పాత్ర పోషించారన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆసక్తిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకున్నారన్నారు. ఈ క్యాంప్ వల్ల విద్యార్థుల భవిష్యత్ కెరీర్ నిర్మాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమలో ముస్కాన్ సంస్థ అధికారి ప్రవేష్ దేవనాథ్, పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాయంపల్లి లేఅవుట్ జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు

**-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విన్నవించిన ప్రజలు**



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న రాయంపల్లి లేఅవుట్ జగనన్న కాలనీ ప్రజలు

ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని రాయంపల్లి లేఅవుట్ జగనన్న కాలనీలో (సర్వే నంబర్ 603) మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ ప్రజలు కోరారు. సోమవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కాలనీ ప్రజలు తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాలు వచ్చిన సమయంలో మట్టిరోడ్లు బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. రోడ్లకు ఇరువైపులా ముళ్ల చెట్లు ఏపుగా పెరుగడంతో వాటిని పాములు ఆవాసంగా చేసుకొని రాత్రింబవళ్ళు సంచరిస్తున్నాయని వివరించారు. కాలనీలో అక్కడక్కడ ఉన్న వీధి దీపాలు కూడా సక్రమంగా వెలుగడం లేదని వీధి దీపాల సంఖ్యను పెంచాలని కోరారు. కాలనీలో తాగునీటికి అష్టకష్టాలు పడుతున్నామని ఒక బోరు మాత్రమే ఉండగా అది ఉప్పునీటి బోరు కావడంతో తాగడానికి పనికి రావడంలేదన్నారు. పక్కనేవున్న లక్ష్మినరసింహ కాలనీ నుండి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటుచేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.

## నేడు సిద్దేశ్వరాలయంలో హుండీ లెక్కింపు

అమరాపురం జులై 21 ప్రభాతవార్త

అమరాపురం మండలం హేమావతి గ్రామములో వెలసిన శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయములో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి బి నరసింహరాజు తెలిపారు. దేవాలయంలోని శాశ్వత హుండీలను లెక్కించుటకు మంగళవారం ఉదయం 10.00 గంటలకు నిర్ణయించినట్లు కావున భక్తాదులు, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గ్రామ ప్రజలు నాయకులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## ఉపాధ్యాయుడి ప్రవర్తన పై డివైఈవో విచారణ

వజ్రకరూరు జూలై 21 ప్రభాతవార్త

మండలంలోని చిన్న హోతురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19న విద్యార్థులపట్ల గణితఉపాధ్యాయుడు సతీష్ అసభ్యంగా ప్రవర్తించాడని, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ దాడికిపాల్పడిన ఘటన పాఠకులకు తెలిసిందే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలలో డివైఈవో మల్లారెడ్డి జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. విద్యార్థులను ఉపాధ్యాయులను విచారించిన అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు తెలిపారు. ఏఐఎస్ఎ విద్యార్థి సంఘం నాయకులు ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం అందజేశారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

గుమ్మఘట్ట జూలై 21 ప్రభాతవార్త



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధులకు దుప్పట్లు, పలహారలు పంపిణీ చేసారు దేవుని కృపలో రాయదుర్గం పట్టణం నందు రాయదుర్గం పాస్టర్స్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు మోషే జన్మదిన సందర్భంగా వృద్ధులు కుటుంబానికి ఆసరాగా దుప్పట్లు ఫలహారాలు చిరు కానుక ఇవ్వడమైనది వృద్ధ దంపతులు ఏ ఆధారము లేక నిరాశ తో జీవిస్తున్నారు ఇలాంటి వారికి సహకారం అందించడం చాలా సంతోషమని మోషే తెలియజేశారు గర్భఫలము యెహోవా ఇచ్చు బహుమానం అని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ దేవుడు ఎల్లవేళల కాపాడాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ శుభములు తెలుపుతూ వరప్రసాద్ మరియు కమిటీ కేక్ కటింగ్ తదనంతరం సన్మానించడం జరిగింది చేంజ్ ఫర్ సొసైటీ ఫౌండర్ జబీవుల్లా ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి విషయాలు తెలిపారు సేవ ట్రస్ట్ ఫౌండర్ గంగాధర్ మంచిని శ్రేయస్సును తెలియజేశారు ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం మంచిదని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ అధ్యక్షులు సురేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి సెక్రెటరీ సతీష్ దానియేల్ ట్రెజరర్ జాన్ పాల్ మీడియా కోఆర్డినేటర్ ఇసాక్ దీ, హిరెహాళ్ మండలం కన్వీనర్ ప్రసాద్ జాయింట్ సెక్రెటరీ జాన్సన్ జాయింట్ ట్రెజరరీ కలుగోడు మనోహర్ మరియు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేలాల తేదీలు ప్రకటించడం..అనివార్య కారణాలంటూ వాయిదా వేయడం..!

**-పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో విచిత్ర పరిస్థితులు**

ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త



పెన్నహోబిళంలోని ప్రసిద్ధ లక్ష్మినరసింహస్వామి ఆలయ సముదాయం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీన మంగళవారం జరుగాల్సిన వేలాలు అర్ధాంతరంగా వాయిదా పడ్డాయి. కొన్ని అనివార్య కారణాలతో వేలాలను వాయిదా వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత జూన్ నెల 30వ తేదీన ఆలయంలో బియ్యం బేడల వేలం జరుగుతుందని ప్రకటించి ఆపై ఉన్నఫలంగా ఆ వేలాన్ని వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆతరువాత ఈనెల 22వ తేదీన తలనీలాలు సేకరించుకొను హక్కు, టెంకాయలు విక్రయించుకొను హక్కు, పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు వేలాలతోపాటు నాడు వాయిదావేసినబియ్యం,బేడల అమ్ముకునేహక్కుకై వేలాలు నిర్వహిస్తామని వారం రోజుల క్రితం ప్రకటించారు. అయితే వేలాలకు ఒకరోజు ముందు కొన్ని అనివార్య కారణాలతో వేలాలను వాయిదా వేస్తున్నామని మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తేదీలను ప్రకటిస్తామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రకటన ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. ముందుచూపు లేకుండా వేలాల నిర్వహణకు తేదీలు ఎందుకు ఖరారు చేస్తున్నారో..తీరా వేలాలకు ఒకరోజు ముందు అనివార్య కారణాలతో వేలాలు వాయిదా వేస్తున్నామని ఎందుకు ప్రకటిస్తున్నారో ఎవరికీ అర్థంకాని పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికారులు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఆలోచించుకొవాలని ఇలా ఇష్టమొచ్చినట్లు వాయిదా వేయడం సమంజసం కాదని వేలాల్లో పాల్గొనేందుకు ఆసక్తి కనబర్చుతున్న పాటదారులు చెబుతున్నారు.

## వరుణ దేవుని కరుణ కోసం అఖండ ఏక నామస్మరణం

గుంతకల్లు, జూలై 21 ప్రభాతవార్త



అఖండ ఏకనామస్మరణం చేస్తున్న భజన బృందం సభ్యులు

వరుణ దేవుని కరుణ కోసం మండలంలోని కసాపురం శ్రీగుంత రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అఖండ ఏకనామస్మరణం చేశారు. ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలు వర్షం రాకపోవడంతో ఎండిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరుణ దేవుడు కరుణించి వర్షం కురిపించాలని ఓం నమఃశివాయ అంటూ అఖండ ఏక నామస్మరణం చేశారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో అనుమానితుడు

గుత్తి, జూలై 21 ప్రభాతవార్త



అనుమానితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పట్టణంలోని ఆర్టీసిబస్టాండ్ ప్రాంగణంలో వున్న బైక్ స్టాండ్‌లో ఓ ద్విచక్ర వాహనాన్ని అపహరించిన ఆదోనికిచెందిన ఓ యువకున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా ఆదోనికి చెందిన రమేష్ అనే యువకుడు బస్టాండ్‌లో తాను స్ప్లెండర్ బైక్‌ను పార్క్ చేశానని అంటున్నాడు. అయితే అతడు ఆ బండి కాకుండా టివిఎస్ స్పోర్ట్స్ బైక్‌ను అపహరించి మెకానిక్ వద్ద దాని తాళాలు తీయించేందుకు ప్రయత్నించాడు. అతని వాలకం అనుమానాస్పదంగా వుండడంతో పోలీసులకు వారు సమాచారం అందించారు. హెడ్‌కానిస్టేబుల్ హనుమంతు, సిబ్బంది ఆ యువకున్ని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

## జిఓ నెంబర్ 36ను అమలు చేయాలి



కార్మికులు నిరసన తెలుపుతున్న దృశ్యం

గుత్తి, జూలై 21 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం జిఓ నెంబర్ 36ను అమలు చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ అధ్యక్షుడు సయ్యద్ షెక్షావలి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం నిరసన దీక్షశిబిరంలో వారికిమద్దతుగా పాల్గొన్నారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల్ గోపాల్, చిరంజీవి, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సోషల్ మీడియా జిల్లా సహా సారధిగా బొట్టు శ్రీను

గోరంట్ల, జూలై 21 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్‌గా గోరంట్లకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్‌గా అవకాశం కల్పించిన గోరంట్ల మోహన్ శేఖర్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటూ అదేవిధంగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రథసారథి పివిఎన్ మాధవ్‌కు. ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్‌కు. జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులకు, పెనుగొండ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

కనేకల్లు జూలై 21 ప్రభాతవార్త



భజనలు చేస్తున్న భక్తాదులు

కనేకల్లు మండల కేంద్రంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు ఆషాడము సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ్ స్వామి తెలిపారు. ఈసందర్భంగా ఉదయాన్నే స్వామివారికి గంగపూజ బస్మాభిషేకం పంచామృత అభిషేకం రుద్రాభిషేకం ఆకుపూజలు తదితరపూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారి భజన కార్యక్రమం చేపట్టి ప్రసాదం పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్వామివారిని వందలాది మంది దర్శించుకున్నారు శ్రీ చిక్కనేశ్వర స్వామి కనేకల్ నందు నడియాడి తిరిగిన ప్రదేశం కాబట్టి ఆయన నమ్మిన భక్తులకు కొంగుబంగారంగా కోరికల తీర్చే కరుణమూర్తిగా అవతరించాడని ఆయన నమ్ముకున్న భక్తులకు ఎల్లవేళలా అండగా నిలిచి చూడగా ఉంటాడని ఇక్కడ ప్రజల విశ్వాసం. శ్రీ చిక్కనేశ్వర స్వామి ఆనాడు త్రవ్వించిన చెరువు నేడు కనేకల్ మండల ప్రజలకు జీవన ఆధారమైంది.

# రాకెట్లలో 'బేటి బచావో-బేటి పడావో' అవగాహన కార్యక్రమం

-పలు అంశాలను వివరించిన వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది




రాకెట్లలో జరిగిన బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం దృశ్యం

ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం 'బేటి బచావో-బేటి పడావో' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్, సీహెచ్‌వో నాగరంగయ్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ బాలికలను చదివించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొందరు తల్లిదండ్రులు వారసుడిగా మగ బిడ్డే ఉండాలని గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తెలిస్తే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని బాల్య వివాహాలు చేస్తే వారి చదువులు పాడై అనేక రకాలకైన శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆడ పిల్లలను బాగా చదివిస్తే వారు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర, స్టాఫ్ నర్సు అనీత, ఫార్మసి ఆఫీసర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు విద్యతోపాటు కళా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

-ప్రభుత్వం ఉరవకొండలో సంగీత కళాశాలను ఏర్పాటు చేయాలి

-బాలికల కళాశాల సందర్శనలో సంగీత దర్శకుడు ఎస్.ఎ.ఖుద్దూస్



విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతున్న సంగీత దర్శకుడు, తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా మ్యూజిషియన్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.ఎ.ఖుద్దూస్

ఉరవకొండ, జూలై 21 ప్రభాతవార్త

విద్యార్థినులు విద్యతోపాటు కళా నైపుణ్యాలను పెంపొందించుకో వాలని ప్రముఖ సంగీత దర్శకుడు, తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా మ్యూజి షియన్స్ యూని యన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.ఎ. ఖుద్దూస్‌సూచించారు. సోమవారం ఆయన ఉరవకొండపట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్‌కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్ వి.హెచ్.పి.షాషావలి అధ్యక్షతన విద్యార్థినులకు నైతికవిలువలు, విద్య, భవిష్యత్తు అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎ.ఖుద్దూస్ మాట్లాడుతూ విద్యార్థినులు అవకాశాలను అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా



విద్యార్థినులతో సంగీత దర్శకుడు ఎస్.ఎ.ఖుద్దూస్, ప్రిన్సిపాల్ వి.హెచ్.పి.షాషావలి

అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని తమకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించడానికి ప్రయతి ్నంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉరవకొండలో సంగీత కళాశాలను ఏర్పాటుచేసి విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికితీసి భావితరాలకు మంచి సంగీత కళాకారులను అందించాలని కోరారు. ఈసందర్భంగా తాను సంగీత దర్శకత్వం వహించిన పలు చిత్రాల్లోని పాటలను స్వయంగా పాడి వినిపించిన ఎస్.ఎ.ఖుద్దూస్ విద్యార్థినులకు డొక్కా సీతమ్మ మధ్యాన్న భోజన పథకం కింద భోజనం వడ్డించారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందించి పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చారు.. మెటీరియల్ మరిచారు

అగళి, జులై 21 ప్రభాతవార్త

అగళి మండలానికి రైతుల శ్రేయస్సు దృశ్య వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశారు. కానీ వాటికి మెటీరియల్ అనగా విద్యుత్ స్తంబాలు, వైర్లు ఇతరాత్ర సామాగ్రి లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతుల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ట్రాన్స్‌ఫార్మర్లు అందిస్తోంది. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోని ఏ నియోజకవర్గానికి లేని విధంగా వందలాది ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయడం కాదు, పంపిణీ చేసి నెల రోజులు గడుస్తున్నా, వాటిని అమరు ్చకోవడానికి వైర్లు,స్తంభాలు ఇతరాత్రసామగ్రిని పంపిణీ చేయకపోవ డంతో రైతులు వాటికోసం సంబంధిఇత ట్రాన్స్‌కోఅధికారులచుట్టూ తిరుగు తున్నా వాటిని ఇంతవరకు అమర్చలేదని రైతులు ఆవేధనవ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సత్వరమే ట్రాన్స్‌ఫార్మర్లకు మెటీరియల్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, జులై 21 ప్రభాతవార్త

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన సభ కార్యక్రమం జరిగింది. ఈ సభలో ప్రధానోపాధ్యాయులు జయరాం అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్‌రామిరెడ్డి, గ్రామపెద్దలు గోవిందరెడ్డి, టిడిపినాయకులు వెంకటరామి రెడ్డి పాఠశాలకమిటీచైర్మన్ శేఖర్‌పాల్గొన్నారు. మాజీ ప్రధాన ఉపాధ్యాయులు యు.శ్రీనివాసులు ఎన్.చెన్నవీరప్ప, వై.తిరుమల రెడ్డి, రేణుకాదేవికి బదిలీ వీడ్కోలు సన్మానంచేశారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని ఉపాధ్యా యుల బృందం, ఎంపీయుపిఎస్ నక్కలపల్లి తదితరులుపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు




ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రుడు

హిందూపురం టౌన్ జులై 21 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపా లిటీ పరిధిలోని కొట్నూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో ఇతర వ్యక్తులకు కాయాలయ్యాయి. హిందూపురం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న శీనా నాయక్, నాగరాజులు పని ముగించుకుని పెనుకొండ వైపు స్వగ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఇద్దరికీ బలమైన గాయాలయ్యాయి. కారులో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా గాయపడిన ఇద్దరు వ్యక్తులను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలించినట్లు సమాచారం.

# సబ్ జైలు ను ఆకస్మిక తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



ఖైదీలతో ముఖాముఖి నిర్వహిస్తున్న సీనియర్ సివిల్ జడ్జ్ రాజశేఖర్

కళ్యాణదుర్గం టౌ, జూలై 21, ప్రభాతవార్త

పట్టణంలోని సబ్ జైలును సోమవారం అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పద రికార్డులు పరిశీలించి, సబ్ జైలులోని మౌలిక సదుపాయాల గూర్చి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో ముఖాముఖ సమావేశం నిర్వహించారు. ఎవరికైనా న్యాయవాదిని నియమించుకునేందుకు స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఖైదీలంతా బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజశేఖర్ సూచించారు. ఈకార్యక్రమంలో లీగల్‌ఎయిడ్‌కౌన్సిల్ టి.దాదాఖలందర్, టి రామాంజనేయులు హెడ్వార్డ్ రవి, న్యాయవాది చలపతి కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రెడ్డి గారు... ఏంటి మీ నోట ఆ మాటలు

- జె.సి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు....మా మనోభావాలను దెబ్బతీశాయి

- కలెక్టర్ చేతన్‌కు ఫిర్యాదు చేసిన జిల్లా ఎంపిడిఒల సంఘం అధ్యక్షులు గోరంట్ల ఎంపిడిఓ నరేంద్రకుమార్



నిరసన తెలుపుతున్న జిల్లా ఎంపిడిఒల సంఘం నేతలు

గోరంట్ల, జులై 21 ప్రభాతవార్త

గ్రామాల అభి వృద్ధిలో పంచాయ తీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ఎంతో ముఖ్య భూమిక పోషిస్తుం దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకా ల అమలులో మా ఉద్యోగులు రాజీలేని పోరాటం చేస్తున్నారని అలాంటి సందర్భంలో అనంతపురం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి నాగరాజునాయుడుపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు మా మనోభావాలను దెబ్బతీశాయని శ్రీసత్యసాయి జిల్లా ఎంపిడిఒల సంఘం జిల్లా అధ్యక్షులు నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతన్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా సర్వోన్నత అధికారిగా మీరు మాకు మార్గదర్శకాలు సూచించాలని జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రశాంత వాతావరణం కల్పించేలా చూడాలని సంఘం అధ్యక్షులు నరేంద్రకుమార్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, కృష్ణ, నటరాజ్, అశోక్‌కుమార్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్ కృష్ణ, ఎంపిడిఒలు నసీమ, నటరాజు, రఘునాథ్‌గుప్తా, పుట్టపర్తి ఎంపిడిఒ నాగేశ్వర్‌రెడ్డి, ఇఒఆర్‌డిల సంఘం తరుపున అశోక్‌రెడ్డి, ఇందిరా బాల, పంచాయతీ కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, ఈశ్వర్, శ్రావణ్, ఓం ప్రకాష్, గోపీనాథ్, రమణప్ప, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా క్యాబినెట్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, జూలై 21, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణం ఉమా నగర్ లోని నారాయణ పాఠశాలలో సోమవారం క్యాబినెట్ ఇన్‌స్టాలేషన్ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ యువరాజ్, పాఠశాల ఎంజీ యం వి .రామకృష్ణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరపడం వల్ల పిల్లలలో నాయకత్వ లక్షణాలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల లీడర్లుగా దిలీప్, లక్ష్య, మంజునాథ్, మధు లేఖ లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హిదాయతుల్లా, అకాడమిక్ డీన్ లావణ్య , వైస్ ప్రిన్సిపల్స్ రేఖ మరియు శ్రీదేవి, పి ఈ టి అనిల్ పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్రగాయాలు



ప్రమాదానికి గురైన కారు,ప్రమాదానికి గురైన వాహనం

బెలుగుప్ప, జులై 21 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణం ఎస్సీ కాలనికి చెందిన హరిజన రాజేష్(28) తన మేనమామ సంగప్పకు



ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

సోమవారం తెల్లవారుజామున 2:00 గంటలకు గుండెనొప్పి రావడంతో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పగా సంగప్ప బంధువులైన రాజు, జానకి, మల్లక్కలతోపాటు వారి కారులో రాజు డ్రైవర్‌గా ఉంటూ అనంతపురం బయలుదేరగా మార్గమధ్యలో బెళుగుప్ప మండలం కాలువపల్లి గ్రామం వద్ద హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద రోడ్ ప్రక్కన లారీ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్స్ వేయకుండా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా రోడ్ ప్రక్కన ఆపినందున రాజు నడుపుతున్న కారుకు ఎదురుగా మరో వాహనం రావడంతో దాని లైట్ వెళ్తూరుకు లారీ కనబడనందున వెనకవైపు నుండి కారుతో ఢీ కొనగా కారులో ఉన్న 5 మందికి రక్త గాయాలు అయ్యాయి. ఫిర్యాది రాజేష్ (28) సన్ ఆఫ్ తిమ్మయ్య ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు బెలుగుప్ప ఎస్ఐ తెలిపారు.

# మాజీ సర్పంచు అనుచరులతో కాంగ్రెస్‌ను వీడి టిడిపిలో చేరిక

- హోం మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచు

అగళి, జులై 21 ప్రభాతవార్త



కండువా వేసుకుంటున్న దృశ్యం

మండల పరిధిలోని మధూడి పంచాయితీకి చెందిన మాజీ సర్పంచు రాము తన అనుచరులతో సోమవారం మడకశిరలో జరిగిన బహిరంగ సభలో హోం మంత్రి అనిత ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సమక్షంలో హోం మంత్రి మాజీ సర్పంచుకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచు రాము, తాత దివంగత తాతిలింగారెడ్డి ఎమ్మెల్సీ మనువడని, ఈ సందర్భంగా రాము టిడిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు తెలిపారు.

# సెలెక్ట్ అయిన విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ నందు నమోదు చేసుకోండి

కొత్తచెరువు జులై 21 ప్రభాతవార్త.

గత సంవత్సరం 2024 డిసెంబర్ 8వ తేదీ జరిగిన నేషనల్ మీన్స్ మెరిట్ కం స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కి ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 31వ తేదీ లోపు కేంద్ర మానవనుల శాఖ న్యూఢిల్లీ వారి వెబ్సైట్ నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ www.schorships gov.in లో నమోదు చేసుకొని అప్లికేషన్ సమర్పించాలని డిఈఓ జి.కృష్ణప్పతెలిపారు. గత సంవత్సరంలో నే ఓటిఆర్ (వన్ టైం రిజిస్ట్రేషన్ ) మొబైల్ యాప్ ద్వారా పూర్తి వివరాలు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్‌నందు లేదా ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ నందు పొందగలరని సూచించారు అలాగే ఈ విద్యా సంవత్సరం 10, 11,12 తరగతులు ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాలయాల్లో సాధారణ విద్యలు అభ్యసిస్తున్న విద్యార్థులు ఈసంవత్సరం రెన్యువల్‌చేసుకోవాలని సూచించా రు రెన్యువల్ చేసుకొని ఎడల స్కాలర్షిప్ వర్తించదని డీఈవో తెలిపారు.

# త్వరితగతిన రీ సర్వే పూర్తి చేయండి

జెసి అభిషేక్ కుమార్

పుట్టపర్తి(కలెక్టరేట్) జూలై,21, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా రీసర్వే పనులను తృతీయతను పూర్తిచేయాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అంశాలు, రీ సర్వే, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లతో, తాసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ..జిల్లాలోని 32 గ్రామాలలో రిసర్వే చేయాలని ఈ నెలాఖరు లోగా డి ఎల్ ఆర్ పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక క్రింద వచ్చిన అర్జీలను కాల పరిమితి మించకుండానే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా అర్జీదారులతో స్వయంగా మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సర్వే ల్యాండ్ ఎడి విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన




సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఏడిఏ సత్యనారాయణ

గుంతకల్లు, జూలై 21 ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టంపై రైతు సేవా కేంద్రం సహాయకులకు ఏడిఏ సత్యనారాయణ సోమవారం అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డులోని సమావేశ భవనంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారుల్లో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడానికి సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు, పౌరులకు వున్న హక్కును చట్టబద్ధం చేయడానికి కేంద్ర సమాచార కమీషనర్, రాష్ట్ర సమాచార కమీషన్ నెలకొల్పారని పేర్కొన్నారు. పౌరుడు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాల్సి వుంటుందన్నారు. అనంతరం వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాలపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి డి.లీనా వసుంధర, ఏఇఒ శివరాజ్, వీఏఏలు అఖిల్, సురేష్, భార్గవి, అనూష, విహెచ్ఏలు సాయి స్పందన, గౌసియా, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.


# పోలీస్ స్పందనలో 58 అర్జీలు

పుట్టపర్తి, జులై 21 ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్‌సిస్టం) కార్యక్రమాన్ని డిఎస్పి హేమంత్‌కుమార్ నిర్వహించా రు. సందర్భంగా జిల్లానలుమూలనుండి వచ్చినప్రజలతో 58 ఫిర్యాదులను స్వీకరించారు. చట్ట పరిధిలో ఉన్న ఫిర్యాదులపై విచారణ జరిపి తక్షణమే పరిష్కారం చూపాలని, సంబంధిత అధికారులకు డి.ఎస్.పి సూచించారు. ముఖ్యంగా కుటుంబకలహాలు, భూసమస్యలు, సైబర్‌మోసాలు, ఆస్తి పంపకాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పితోపాటు, లీగల్‌అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, డిసిఆర్‌బిసిఐ శ్రీనివాసు లు సిబ్బందిపాల్గొన్నారు. మోసపోయాను న్యాయం చేయండిశ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో నివాసము ఉంటూ ఒక వ్యక్తిని నమ్మి మోసపోయానని బాధితురాలు సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదు నివేదిక లో జిల్లా ఎస్పీ వి.రత్న కి ఫిర్యాదు చేశారు. బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి అంగళ్లు ప్రాంతానికి చెందిన పసుపులేటి పావని (27) కి 9 సంవత్సరాల క్రితం వినోద్ కుమార్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. ఆమెకు 7 సంవత్సరాల కుమారుడు ఉన్నారు. 2021లో భర్త అనారోగ్యం కారణంగా మరణించారు బాధితురాలు పి.పావనికి తల్లిదండ్రులు, అత్త మామలు ఎవరూ లేని అనాథగా జీవిస్తున్నట్లు తెలియజేశారు. బి కొత్తకోట టి సదుం ప్రాంతానికి చెందిన గొల్ల శ్రీకాంత్‌తో 18 నెలల క్రితం పరిచయం ఏర్పడిందని, ఆపరిచయం ప్రేమగామారి ఆమెని పెళ్లిచేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆమెను శారీరకంగా వాడుకున్నట్లు బాధితురాలు తెలిపింది. ప్రస్తుతం తాను ఏడు నెలలు గర్భవతి అని, శ్రీకాంత్ కి అప్పటికే పెళ్లి భార్య ఉండడంతో బాధితురాలు కి మోసం చేసి తను భార్య దగ్గరికి వెళ్లిపోయినట్లు తెలియజేసింది. అయితే శ్రీకాంత్ చేసిన మోసానికి పూర్తిగా నష్టపోయానని, అధికారులు తనకు న్యాయం చేయాలని ఆమె కోరుతోంది.

# అబద్ధాలు వీడి అభివృద్ధిపై చర్చకు రండి

- బిజెపి నాయకులకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సవాల్



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హోమ్ శాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్

పావగడ, జులై 21 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించకుండా అబద్ధాలు వీడి రాష్ట్ర అభివృద్ధిపై చర్చకు రావాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం పావగడలో నిర్వహించిన తుంగభద్రా త్రాగునీటి పథకాన్ని ప్రారంభించి అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. రూ.2529 కోట్ల నిధులతో తుంగభద్ర త్రాగునీటి పథకాన్ని ప్రారంభించి ఆరు తాలూకాలకు ఫ్లోరైడ్ రహిత నీటిని అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. దీనితో 17 లక్షల 50వేల మంది ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కలుగుతుందన్నారు. పావగడ తాలూకాలో 270 గ్రామాలకు, పావగడ పట్టణానికి నీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకానికి శంకుస్థాపన చేసింది నేనే ప్రారంభిస్తున్నది నేనే ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బిజెపి హయాంలో రాష్ట్రంలో ఇటువంటి అతిపెద్ద ప్రాజెక్టు ఏదైనా ప్రవేశపెట్టారా అని ప్రశ్నించారు. అబద్ధాలు చెబుతూ ప్రజలకు మోసం చేయడమే తప్ప వారికి రాష్ట్ర అభివృద్ధి పట్టదని తీవ్రంగా మండిపడ్డారు. పావగడలో 2050 మెగా వ్యాట్స్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ పార్కు నిర్మాణం జరిగిందని, ఇంకా రెండు నెలల లోపు 2 వేల మెగా వ్యాట్స్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ పార్కును నిర్మిస్తున్నట్లు తెలిపారు. నంజుండప్ప వరది ప్రకారం పావగడ వెనుకబడిన తాలూకాగా గుర్తింపు పొందిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చెందుతున్న తాలూకాగా గుర్తింపు పొందుతున్నదన్నారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136 స్థానాల్లో గెలిచిన తర్వాత జెడిఎస్ పార్టీకి వణుకు పుట్టిందని బిజెపితో ఎంపీ ఎన్నికల్లో దోస్తీ కట్టిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఐదు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తున్నామన్నారు. శక్తి యోజన ద్వారా ఇప్పటికే ఐదు కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. గృహ జ్యోతి యువజన ద్వారా 200 యూనిట్స్ విద్యుత్‌ను కోటి 64 లక్షల కుటుంబాలు ఉపయోగించుకుంటున్నారు. గృహలక్ష్మి యోజన ద్వారా కోటి 23 లక్షల కుటుంబాల పెద్దలకు నెలకు 2,000ను అందిస్తున్నట్లు తెలిపారు. అన్నభాగ్య యోజన ద్వారా పేద ప్రజలకు నెలకు 10 కేజీలు బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఐదు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తున్నామన్నారు. వీటిపై బిజెపి ఆరోపణలు చేయడం మానుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 2028 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. తాలూకా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్‌ను ఎల్లవేళలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ మాట్లాడుతూ.. తుంగభద్రా త్రాగునీటి యోజన ద్వారా 1161 గ్రామాలకు త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20024 నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పావుల తాలూకాలో 7 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగాయని ఇదే అందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని బిజెపి నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ మాట్లాడుతూ.. పావగడ తాలూకాకు తుంగభద్ర త్రాగునీటి యోజన ద్వారా ఫ్లోరైడ్ రహిత నీటిని అందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. తాలూకాలో ఇల్లు లేని నిరుపేదలకు 3000 ఇళ్లను కేటాయించాలన్నారు. పావగడ పట్టణానికి 500 ఇండ్లను కేటాయించాలని కోరారు. తుమకూరులో విద్యను అభ్యసిస్తున్న పావగడ విద్యార్థులకు 30 రిజర్వేషన్లు హాస్టల్లో కల్పించాలని కోరారు. తుముల్ మెగా డైరీకి 200 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలన్నారు. తాలూకాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు. డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ శాఖ మంత్రి మహాదేవప్ప, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ప్రియాంక ఖర్గే, చిత్రదుర్గంఎంపీగోవింద, కారుజోళ ఎమ్మెల్సీ లు రాజేంద్ర, డిటి శ్రీనివాస్, చళికెరె ఎమ్మెల్యే రఘుమూర్తి, మాజీమంత్రి వెంకటరమణప్ప, గ్యారంటీ యోజనా సమితి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, జిల్లాతాలూకాస్థాయి ఉన్నతాధికా రులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ టి.ఎన్.నరసింహయ్య, పావడ మున్సిపల్ చైర్మన్ సుధేష్ బాబు, కౌన్సిలర్ టెంకాయల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజేష్, శంకర్ రెడ్డి, బత్తినేని నాని, అన్నదానపుర లక్ష్మినారాయణ, జయరాం తదిత రులు హాజరయ్యారు. సమావేశంలో దాదాపు 15 వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

